ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.06.2024 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై సురక్షిత ప్రయాణా నికి అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని రోడ్లు , భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.
2. తాండూరులో పప్పుధాన్యాల బోర్డు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించింది.
3. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సింగరేణి బ్లాక్స్ వేలం వేయడం కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ విమర్శించారు.
4. నీట్ అండర్ గ్రాడ్యుయేట్ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ కి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అప్పగించింది.

**KOMATIREDDY:** హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి పై సురక్షిత ప్రయాణానికి అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న 65వ నెంబర్ జాతీయ రహదారిపై భువనగిరి ఎక్స్ రోడ్డు వద్ద నిర్మించే ఫ్లై ఓవర్ వంతెనకు మంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు.. జాతీయ రహదారులపై నిత్యం ప్రమాదాలు

జరుగుతున్న ప్రాంతాలను ఇప్పటికే బ్లాక్ స్పాట్ లుగా గుర్తించామని , వాటిని సరి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి చెప్పారు. **(PTC)**

**BOARD :** తాండూరులో పప్పుధాన్యాల బోర్డు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ ప్రతిపాదన పట్ల సానుకూలత వ్యక్తం చేసినట్టు రాష్ట్ర వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. కేంద్రమంత్రితో ఆయన నిన్న చర్చలు జరిపారు. పామాయిల్ సాగు చేస్తున్న రైతులను ఆదుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.**(DESK)**

**PEDDAPALLY MP :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సింగరేణి బ్లాక్స్ వేలం వేయడం కార్మికులపై తీవ్ర ప్రభావం చూపుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ విమర్శించారు. సింగరేణి తో పాటు దేశ వ్యాప్తంగా 8 బొగ్గుగనులను వేలం వేయాలని నిర్ణయించడం సరైంది కాదని ఆయన అన్నారు. ఇప్పటికే గడిచిన పది సంవత్సరాల కాలంలో బీజేపీ, బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు సింగరేణి కార్మికులను నిర్లక్ష్యం చేశాయని ఎంపీ పేర్కొన్నారు. **(PTC)**

**SWADESHEE SWAVALAMBANA:** విస్తృత జనాభాను దేశానికి భారంగా కాకుండా సంపద గా పరిగణించాలని స్వదేశీ జాగరణ్ మంచ్ అఖిలభారత కన్వీనర్ ఆర్. సుందరం అన్నారు. హైదరాబాద్ లో ఈ ఉదయం జరిగిన స్వావలంబి భారత్ అభియాన్ రాష్ట్ర సభలో ఆయన ప్రసంగించారు. ఉత్పత్తికి దోహదం చేసే అతిపెద్ద మానవ వనరులు 2050 వరకు భారతదేశంలో మాత్రమే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రాథమిక విద్యతోపాటు ఉపాధి కల్పనా కార్యకాలాపాలను కూడా బాల్యం నుంచే అలవాటు చేయాలని

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ అన్నారు.   సూక్ష్మ, చిన్న పరిశ్రమల్లోనే ఉపాధి అవకాశాల కల్పనకు అపార అవకాశాలున్నాయని సమావేశంలో ప్రసంగించిన లోక్ సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు.**(MSL)**

**KONDA SUREKHA:** తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మరికొన్ని రోజుల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై దేవాదాయ శాఖ అధికారులతో, మంత్రి సురేఖ నిన్న రాత్రి  హైదరాబాద్లో సమీక్ష నిర్వహించారు. బోనాల ఉత్సవ ఏర్పాట్లు, బడ్జెట్ కేటాయింపు తదితర అంశాల పై మంత్రి అధికారులతో చర్చించారు. ఈ ఏడాది బోనాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం  20 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు మంత్రి సురేఖ వెల్లడించారు. ఢిల్లీ కేంద్రంగా తెలంగాణ భవన్ లో తెలంగాణ ఖ్యాతి ఇనుమడించేలా ఉత్సవాలను నిర్వహించాలని అధికారులను ఆమె ఆదేశించారు. **(PN)**

**BONALA COMMITTEE :** ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ఏడుగురు సభ్యుల రాష్ట్రస్థాయి ఉత్సవ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్ చార్జ్ మంత్రులు పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు; రాజ్యసభ ఎంపి అనిల్ కుమార్ యాదవ్  , ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.**(PN)**

**BANDI SANJAY :** ఈరోజు దేశ వ్యాప్తంగా భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి జరుపుకుంటున్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ దేశ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప నాయకుడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి

బండి సంజయ్ కుమార్ అన్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ముఖర్జీ చిత్ర పటానికి బండి సంజయ్ పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అంతకుముందు మహాశక్తి అమ్మవారి ఆలయంలో సంజయ్ మొక్కు నాటారు. భారతదేశ అసలు సిసలైన హీరోగా శ్యామాప్రసాద్ ముఖర్జీని మంత్రి పేర్కొన్నారు. ముఖర్జీ దేశానికి చేసిన సేవలను, త్యాగాన్ని ఆయన వివరించారు. **(PTC)**

**BJP MEDIA INVITATION :** శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాల వేసి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.**(SDP)**

**NEET-CBI :** NEET (UG) పరీక్ష 2024లో జరిగిన అవకతవకలను సమగ్ర దర్యాప్తు కోసం విద్యా మంత్రిత్వ శాఖ  కేంద్రదర్యాప్తు సంస్థ( సీబీఐ)కి అప్పగించింది. పరీక్షల  నిర్వహణను, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఏదైనా వ్యక్తి లేదా సంస్థ ప్రమేయం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.**(NSD)**

**REV. NEET-ARREST:** కాగా NEET-UG పరీక్షలో అదనపు మార్కులు వచ్చిన 15 వందల 563 మంది అభ్యర్థులకు ఈ రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల 20 నిమిషాల వరకు పునఃపరీక్ష నిర్వహించబడుతుంది . నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఉన్నత స్థాయి కమిటీ నివేదికపై సుప్రీం కోర్ట్ పరిశీలన ప్రకారం పునఃపరీక్ష నిర్ణయం తీసుకున్నట్లు NTA తెలిపింది. **(NSD)**

**NEET-PG EXAMINATION POSTPONE :** మరోవైపు ఈ రోజు జరగాల్సిన నీట్-పీజీ ప్రవేశ పరీక్ష వాయిదా పడింది. కొన్ని పోటీ పరీక్షల సమగ్రతపై ఇటీవల వచ్చిన ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. **(NSD)**

**NEET ARREST:** కాగా మరోవైపు నీట్ (UG) పరీక్ష 2024లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై జార్ఖండ్‌లోని డియోఘర్ జిల్లాకు చెందిన ఆరుగురిని బీహార్ పోలీసులు అరెస్టు చేశారు. బీహార్ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం కేసు దర్యాప్తు చేస్తోంది.**(NSD)**

**RAINS :** రాష్ట్రంలో పలు చోట్ల నిన్న విస్తారంగా వర్షాలు కురిశాయి. ఆసిఫాబాద్ జిల్లాలో నిన్న రాత్రి కురిసిన వర్షానికి పలు వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. కాగజ్ నగర్ నుండి దహగం వెళ్లే రహదారిలో అందవెల్లి వద్ద వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడంతో గతంలో తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయగా పెద్దవాగు ఉప్పొంగడంతో తాత్కాలికంగా నిర్మించిన రహదారి కొట్టుకుపోయింది. దీనితో దాదాపు 150 గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయింది.ఇదిలా ఉండగా వరంగల్ జిల్లాలో 21.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. గీసుకొండ, దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, ఖిలా వరంగల్, వరంగల్ మండలాలలో ఒక మోస్తరు వర్షపాతం నమోదు కాగా , సంగెం, వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి, నెక్కొండ మండలాలలో తేలికపాటి వర్షం నమోదయింది. **(PTC ASIFABAD & WGL)**

**MAGGAM WORK TRAINING :** సంగారెడ్డిలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం గ్రామీణ మహిళలకు మగ్గం పనిలో నెల రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్రం సంచాలకుడు వంగా రాజేంద్రప్రసాద్ తెలిపారు. మెదక్ , సంగారెడ్డి జిల్లాలకు చెంది , 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండే మహిళలకు ఈ శిక్షణ

కల్పిస్తామని ఆయన చెప్పారు. శిక్షణ సమయంలో ఉచితభోజనం, వసతి కల్పిస్తామన్నారు. అభ్యర్థులు ఈ నెల 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని .. పూర్తి వివరాలకు 9704446956 ,9490129839 నెంబర్ ల లో సంప్రదించ వచ్చని తెలిపారు.**(PTC)**

**RAYITHEE:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2022-23 ఆర్థిక సంవ త్సరానికి సంబంధించిన ఆయిల్ పామ్ తోటల రైతులకు రాయితీ డబ్బులు విడుదలైనట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎం.జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. **(PTC)**

**ICMR-BHARATH BIOTECH :** భారత వైద్య పరిశోధనా సంస్థ- ICMRను కోవిడ్-19 వ్యాక్సిన్ పేటెంట్‌కు భారత్ బయోటెక్ సంస్థ సహ యజమానిగా చేర్చింది. గతంలో జరిగిన పొరపాటు వల్ల ఐ.సి.ఎం.ఆర్. ను పేటెంట్ దరఖాస్తులో చేర్చలేకపోయినట్టు భారత్ బయోటెక్ ఒక ప్రకటనలో పేర్కొంది. **(MSL)**

**GULF:** నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని , రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. **(PTC)**

**WASTAGES PROCESSING:** వ్యర్థ పదార్థాలను ప్రాసెసింగ్ చేసే ట్రాన్స్ఫర్ స్టేషన్ ల పనులను వెంటనే పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని అధికారులను ఆదేశించారు. **(PTC)**

**NIRMAL :** నిర్మల్ జిల్లాలోని బాసర సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసాలు , ప్రసాదం, పూజలు వంటి వాటికోసం ఆన్లైన్లో సేవ టికెట్లు అందుబాటులోకి చేస్తున్నట్టు ఆలయ ఈవో రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. **(PTC)**